**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.09-03-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/116 - విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ప్రియాంబుల్ సి.ఆర్. నెం.31, ది.02-02-2011లో 2010-11వ సంవత్సరమునకు 13వ ఆర్థిక సంఘ నిధులు రూ.791.39 లక్షలకు ప్రతిపాదనలు ఆమోదించినారు. మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు మెమో నెం.6267/13$^{th}$/2010-11 యాక్షన్ ప్లాను ఆమోదించియున్నారు.

ది.18-02-2011న ప్రిన్సిపల్ సెక్రటరీ, MA & UD Department, Hyderabad వారి ఛాంబరులో జరిగిన మీటింగులో వారు "పి.పి.పి. మోడ్ ద్వారా ప్లాస్టిక్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ నున్నలో ప్రతిపాదిత డంపింగ్ యార్డులో ఏర్పాటు చేయుటకు నగరపాలక సంస్థ వాటా" రూ.100 లక్షలు పనికి బదులుగా వేరొక పనిని ప్రతిపాదించమని సూచించియున్నారు. మరియు పని "1వ టౌన్ కొండ ప్రాంతములో 15 నెం. డీప్ బోర్లు ఏర్పాటు చేయుటకు రూ.9.50 లక్షలు ప్రొవిజన్ కలదు. ఈ పని చేపట్టలేదు. పై రెండు పనులకు రూ.109.50 లక్షలు ఈ గ్రాంటులో మిగిలినవి. ఈ పనులకు బదులుగా ఈ క్రింది పనిని ప్రతిపాదించడమైనది.

| వ. నెం | పని వివరము | 13$^{th}$ వ ఆర్థిక సంఘము నిధుల నుండి 2010-11 సంవత్సరమునకు సంబంధించిన ఖర్చు | నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి అగు ఖర్చు | అంచనా విలువ లక్షలలో |
|---|---|---|---|---|
| 1. | హెడ్ స్లూయిస్ వద్ద నిర్మించుచున్న ఇంటేక్ వెల్ నందు పంప్ సెట్ల ఏర్పాటు. | 109.50 | 11.10 | 120.60 |

పైన ప్రతిపాదించిన అంచనా మొత్తము రూ.120.60 లక్షలకు ప్రభుత్వము వారు మంజూరు చేసిన గ్రాంటులో మిగిలిన నిధులు రూ.109.50 లక్షలు, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి రూ.11.10 లక్షలు ఖర్చు చేయుటకు మరియు 2010-11 సంవత్సరమునకు 13వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలు ప్రభుత్వము వారికి పంపుట కొరకు వ్రాసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ముందు చదవడమైనది. (ఆర్.సి.వి.1-144464 / 2010)

2/117- కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు ఆర్.ఓ.సి. నెం.6267/CDMA/13$^{th}$ FC/ADPS/2010/H3, Dt:05-12-2011 నందు విజయవాడ నగరపాలక సంస్థకు 2012-13 సంవత్సరమునకు 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.1733.75 లక్షలు మంజూరు చేసినారని తెలియపరచుచూ, 2012-13 సంవత్సరమునకు ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాను 'Sanctioning and Monitoring' కమిటీ వారి ఆమోదము కొరకు పంపవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగరమునకు 2012-13 సంవత్సరమునకు ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాను క్రింద ప్రభుత్వము వారు మంజూరు చేసిన మొత్తము రూ.1733.75 లక్షలకు గాను ప్రతిపాదించిన రూ.1828.34 లక్షలకు అగు అదనపు మొత్తము రూ.94.59 లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు 2012-2013 సంవత్సరపు 13వ ఆర్థిక సంఘము నిధులతో చేపట్టుటకు **'ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాను'** మొత్తము రూ.1828.34 లక్షల సి.అర్. నెం.114, తేది:16-02-2012 కౌన్సిల్ వారి తీర్మానమును అనుసరించి ప్రతిపాదనలు ప్రభుత్వము వారికి పంపటమైనది. ఇందు ఈ క్రింది ప్రతిపాదనలు సాంకేతిక కారణముల వలన మార్పు

చేయవలసియున్నది.

| ప. నెం | పని వివరము | 13th వ ఆర్థిక సంఘము నిధుల నుండి 2012-13 సంవత్సరమునకు సంబందించిన ఖర్చు | నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి అగు ఖర్చు | అంచనా విలువ లక్షలలో |
|---|---|---|---|---|
| 1 | డ్రయిన్స్ | | | |
| A | సబ్ - కలెక్టరు ఆఫీసు ఎదురుగా రిజర్వాయర్ కాంపౌండ్‌ను బందరు కాలువ దగ్గర దక్షిణ దిశన ఆర్.సి.సి. రిటైనింగ్ వాలు నిర్మాణము. | 90.00 | -- | 90.00 |
| 2 | మంచినీటి సరఫరా అభివృద్ధి | | | |
| D | గులాం మొహిద్దీన్ నగర్ నందు 750 కె.లీ. సామర్థ్యం గల GLSR నిర్మాణము. | 89.00 | | 89.00 |

కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారి సలహా మేరకు సాంకేతిక విషయములు పరిగణలోనికి తీసుకొని సదరు ప్రతిపాదనలు ఈ క్రింది విధంగా మార్పు చేయడమైనది.

| ప. నెం | పని వివరము | 13th వ ఆర్థిక సంఘము నిధుల నుండి 2012-13 సంవత్సరమునకు సంబందించిన ఖర్చు | నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి అగు ఖర్చు | అంచనా విలువ లక్షలలో |
|---|---|---|---|---|
| 1 | మంచినీటి సరఫరా అభివృద్ధి | | | |
| A | సబ్ - కలెక్టరు ఆఫీసు ఎదురుగా ఉన్న రిజర్వాయరుకు బందరు కాలువ వైపు రక్షణ గోడను (ఆర్.సి.సి. రిటైనింగ్ వాలు) నిర్మాణము. | 90.00 | -- | 90.00 |
| B | గులాం మొహిద్దీన్ నగర్ నందు 750 కె.లీ. సామర్థ్యం గల ELSR నిర్మాణము. | 89.00 | 43.00 | 132.00 |

కావున కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు సాంకేతిక విషయములు పరిగణలోనికి తీసుకొని పైన పేర్కొన్న విధంగా సూచించిన ప్రతిపాదనలు మార్పులు చేయుటకు మరియు ప్రతిపాదనలు మంజూరు కొరకు ప్రభుత్వం వారికి పంపుటకు మరియు అదనపు మొత్తము రూ.43.00 లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు వ్రాసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ముందు చదవడమైనది.
(ఆర్.సి.వి.1-144464/10)

3/118- శ్రీ హెచ్.టి.రామకృష్ణ, జనరల్ మేనేజరు, కేసినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారి లేఖ ది.08-02-2012లో వారు రూ.8,93,000/-లు 100% కంట్రిబ్యూషన్ చెల్లించినందున ఆచార్య రంగా నగర్ నందు ఎమ్.జి. రోడ్డు నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డుకు శ్రీ కేశినేని వెంకయ్య రోడ్డుగా నామకరణం చేయవలసినదిగాను లేనిచో తాము చెల్లించిన కంట్రిబ్యూషన్‌ను రూ.8,93,000/-లు రిఫండు యివ్వవలసినదిగా కోరియున్నారు.

పూర్వము జనరల్ మేనేజరు, కేశినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు డోర్ నెం.40-9-45 ముందు గల రోడ్డు అనగా అచార్య రంగా నగర్ నందలి మెయిన్ రోడ్డు చాలా అధ్వాన్నముగా ఉన్నదనియూ వాహనముల రాకపోకలకు చాలా అసౌకర్యముగా ఉన్నదనియూ, కనుక సదరు రోడ్డుకు అనగా ఎమ్.జి. రోడ్డు నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డుకు "కీ.శే. శ్రీ కేశినేని వెంకయ్య రోడ్డు" అని నామకరణము చేసిన యెడల రోడ్డు నిర్మాణమునకు అగు ఖర్చు భరించెదమని తెలిపియున్నారు.

అందుపై సదరు విషయము తగు నిర్ణయమునకుగాను కౌన్సిల్ వారి ముందుంచగా కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.66, ది.19-6-2007 నందు ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారికి ఈ విషయము రిఫర్ చేసియున్నారు. తదుపరి ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారు తమ తీర్మానము నెం.30/31, ది.25-6-2007 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ వాయిదా వేసియున్నారు.

దరిమిలా పరిశీలన జరుపగా సదరు ప్రాంతము చాలా కాలము నుండి ఆచార్య రంగానగర్‌గా పిలువబడుచున్నదనియూ మరియు ఆచార్య రంగా నగర్ అనునది ప్రాంతము పేరేగానీ, రోడ్డు పేరు కాదని సిబ్బంది ఎంక్వయిరీలో అక్కడి ప్రజలు తెలిపినారు. కావున సదరు రోడ్డునకు అర్జీదారు కోరిన విధముగా " శ్రీ కేశినేని వెంకయ్య రోడ్డు" గా నామకరణము చేయుటకు అర్జీదారు రివైజ్డు ఎస్.ఎస్.ఆర్. రేట్ల ప్రకారము రూ.8,93,000/-లు (పాత ఎస్టిమేషన్ రూ.7,44,000/-లు) 100 శాతము డొనేషన్‌గా సి.సి. రోడ్డు నిర్మాణము నిమిత్తమై చెల్లించు షరతుపై అంగీకరించవచ్చునెడి ఆఫీసు రిమార్కులతో తగు నిర్ణయము కోరుచూ తిరిగి విషయము ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారి ముందు ఉంచడమైనది.

తదుపరి ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారు తమ తీర్మానము నెం.20/54, ది.6-10-2007 నందు సదరు కేశినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు సూచించిన రోడ్డుకు విరాళముగా యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుచూ సదరు వీధి పేరు పెట్టుటకు ఆచార్య రంగా నగర్ మినహా మరి ఏదైనా ప్రాంతము అనగా వీధి పేరు లేని ప్రాంతమును సూచించవలసినదిగా తీర్మానించియున్నారు.

తదుపరి సదరు విషయమును జనరల్ మేనేజర్, కేశినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారికి ది.20-11-2007 గల ఆఫీసు ఎండార్సుమెంటు ద్వారా తెలియజేస్తూ సదరు కంట్రిబ్యూషన్ ఎమౌంటు రూ.8,93,000/-లు చెల్లించుచూ రోడ్డు నామకరణమునకుగాను ఏదైనా యితర రోడ్డును సూచించవలసినదిగా కోరడమైనది.

తదుపరి జనరల్ మేనేజర్, కేశినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు ది.15-12-2007న గల వారి లేఖ నందు రూ.8,93,000/-లు చెక్కును అందచేయుచూ సదరు పైన తెలుపబడిన రోడ్డును "శ్రీ కేశినేని వెంకయ్య రోడ్డు" గా నామకరణము చేయవలసినదిగానూ, లేని యెడల వారి విరాళము తిరిగి రిఫండు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీమతి కోగంటి విమలకుమారి, 13వ డివిజన్ కార్పోరేటర్ ది.4-1-2008న గల వారి లేఖ నందు శ్రీ కేశినేని టూర్స్ అండ్ ట్రావెల్స్ వారు సదరు రోడ్డు అభివృద్ధి నిమిత్తము రూ.8,93,000/-లు చెల్లించియున్నందున యిది వరలో ఆ రహదారికి పేరు లేని యెడల "శ్రీ కేశినేని వెంకయ్య రోడ్డు" గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు. అందుపై ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.1/42, ది.30-01-2010 నందు పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు.

కావున, ఆచార్య రంగా నగర్‌లో యిది వరలో ఏ పేరు లేనందున, ఎమ్.జి. రోడ్డు నుండి నలందా స్కూలు వరకు గల రోడ్డునకు "శ్రీ కేశినేని వెంకయ్య రోడ్డు" గా నామకరణము చేయు విషయమై తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.జి6-71724 / 2006 )

4/119- విజయవాడ నగర పరిధిలో గల రాజరాజేశ్వరి పేట, వాంబేకాలనీ, పాయకాపురం, ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్ మరియు కండ్రిక మొదలైన ప్రాంతములు బుడమేరుకు ముంపునకు గురగు ప్రాంతములు అయినందున, మరియు సదరు ప్రాంతములలో నివసించు ప్రజలను నది ఒడ్డున నివాసితులను తరలించే వారనియు, సదరు ప్రాంతములు తరచుగా వరద ముంపు, అతిసార వ్యాధులు మరియు దోమలు పెరుగుటకు అవకాశము గల ప్రాంతములు అగుట వలన తరచుగా మలేరియా, డెంగ్యూ మరియు వైరల్ జ్వరములు వ్యాప్తి చెందుట వలన ప్రజారోగ్య దృష్ట్యా అదుపు చేయుటకు అర్బన్ హెల్త్ సెంటర్స్ మరియు మున్సిపల్ కమ్యూనిటీ హెల్త్ సర్వీసెస్ ద్వారా అదుపు చేయుచున్ననూ క్లినికల్ ల్యాబ్ సౌకర్యములు ప్రభుత్వము తరపునగాని, నగరపాలక సంస్థ తరపునగాని లేనందున ఆ ప్రాంత ప్రజలు ల్యాబ్ పరీక్షలకు రూ.1000/-లు ఖర్చు పెట్టుచున్నందున మరియు సదరు ల్యాబ్ సౌకర్యములు కల్పించుటకు దాదాపుగా రూ.40 లక్షలకు పైగా క్యాపిటల్ ఖర్చులు అగుననియు మరియు నిర్వహణ ఖర్చులు ఎక్కువగా అగును గనుక సాధ్యమైనట్లైయితే ఎవ్వరైన దాతలు ద్వారా ఆ ప్రాంతములో క్లినికల్ ల్యాబ్ సౌకర్యములను కల్పించుటకు ప్రయత్నము చేయగా నగరములో ప్రముఖ మోటార్

వ్యాపారస్థులైన శ్రీ ప్రభు కిషోర్ గారు ముందుకువచ్చి క్లినికల్ ల్యాబ్‌కు అవసరమైన ఎక్స్‌రే ప్లాంటు బయోకెమిస్ట్రీ, ఎనలైజర్ సెల్ కౌంటర్ మరియు ఇ.సి.జి మిషన్ మొదలైన పరికరములు ఏర్పాటు చేయగలమనియు మరియు వైద్య పరీక్షలు నిర్వహించుటకుగాను క్రింద తెల్పిన కనీస ఖర్చులు వసూలు చేయుటకు మరియు సదరు హస్పటల్ కు "నవరత్నం కేశవరావు చారిటబుల్ హెల్త్ సెంటర్" పేరు పెట్టిన యెడల పై సౌకర్యము కల్పించగలవాడనని తెలియజేసినారు మరియు వై.యస్.ఆర్ జీవన్‌ధార ఫార్మసి కూడా నడపగలమని తెలిపియున్నారు.

| Name of the test | WCH | General |
|---|---|---|
| **Clinical Pathology / Haematology** | | |
| Haemoglobin (HB%) | 10 | 20 |
| Total WBC Count (TC) | 10 | 20 |
| Differential Count (DC) | 10 | 25 |
| ESR | 10 | 25 |
| Total RBC count (TRBC) | 10 | 20 |
| Absolute Eosinophil count (AEC) | 10 | 20 |
| Platelet count | 30 | 40 |
| Packed cell volume (PCV) | 10 | 25 |
| Peticulocyte count | 10 | 25 |
| Peripheral smear study (PSS) | 20 | 45 |
| Haemogram | 50 | 150 |
| BT+CT | 10 | 20 |
| Group & Rh Type | 20 | 35 |
| CBC (HB, TC, DC, PLT, RBC, PCV) | 40 | 70 |
| CBP | 50 | 80 |
| QBC for M.P | 70 | 125 |
| Dipstic / MP | 90 | 150 |
| Smear for MP | 10 | 30 |
| **Bio Chemistry** | | |
| Blood sugar (FAS/PP/RBS) | 15 | 30 |
| BTT | 75 | 100 |
| Blood Urea | 20 | 40 |
| Serum total proteins | 20 | 40 |
| Serum Albumin | 20 | 40 |
| Serum A/G Ratio | 40 | 70 |
| Serum Uric Acid | 40 | 60 |
| **Serum LFT (Liver Function Test)** | 90 | 180 |
| SGPT | 30 | 55 |
| SGOT | 30 | 55 |
| Serum Bilirubin (Total) | 20 | 35 |
| Serum Bilirubin (Direct) | 20 | 35 |
| Serum Alkaline Phosphatase | 40 | 60 |
| **Serum Lipid profile** | 90 | 220 |
| Serum Cholesterol | 30 | 50 |
| Serum Triglycerides | 40 | 60 |
| **Thyroid Profile** | | |
| T3 | 100 | 110 |
| T4 | 100 | 110 |
| TSH | 100 | 110 |
| **Serology** | | |
| Widal (Slide Test) | 30 | 50 |
| VDRL | 30 | 50 |
| RA Ractor (Rheumatoid Factor) | 60 | 80 |
| CRP | 60 | 90 |
| ASO. Titre | 60 | 130 |
| H.I.V ½ (Screening) | 70 | 200 |
| HB Sag (Rapid Card Method) | 50 | 100 |
| Mantoux | 20 | 35 |
| **Urine For** | | |
| Urine Analysis | 40 | 50 |
| Specific gravity | 10 | 15 |
| PH | 10 | 15 |
| Ketone bodies | 10 | 20 |
| Urine albumin | 10 | 15 |
| Urine Sugar | 10 | 15 |
| Urine Microscopy | 10 | 20 |
| Urine bile salt & bile pigments (each) | 10 | 15 |

| | | |
|---|---|---|
| Urobilinogen | 10 | 15 |
| HCG (Pregnancy test) | 30 | 60 |
| Urine Routine | 25 | 40 |
| **Motion examination** | | |
| Motion for accult blood | 15 | 30 |
| Motion for micro | 10 | 15 |
| OVA&CYST | 10 | 25 |
| Reducing substance | 10 | 10 |
| **Semen Analysis** | 30 | 60 |
| **ECG** | 50 | 85 |

| Name of the test | WCH | GEN | Name of the Test | WCH | GEN |
|---|---|---|---|---|---|
| **FEVER CAPSULE**<br>CBP<br>WIDAL (SLIDE TEST)<br>QBC FOR M.P<br>URINE ROUTINE | 175 | 295 | **TOTAL BODY CHECK UP**<br>HAEMOGRAM<br>GROUP & RH TYPE<br>BLOOD SUGAR (FAS) WITH URINE<br>BLOOD SUGAR (PP) WITH URINE<br>BLOOD UREA<br>SERUM CREATININE<br>LFT<br>LIPID PROFILE<br>RA FACTOR (RHEUMATOID FACTOR)<br>CRP<br>ASO. TITRE<br>H.I.V ½ (SCREENING)<br>H.B Sag (RAPID CARD METHOD)<br>THROID PROFILE<br>MOTION EXAMINATION<br>URINE ANALYSIS<br>ECG<br>CHEST X-RAY PA VIEW | 1030 | 1910 |
| **KIDNEY PROFILE**<br>BLOOD UREA<br>SERUM CREATININE<br>TOTAL PROTINS<br>SERUM ALBUMIN<br>SERUM A/G RATIO<br>SERUM URIC ACID<br>SERUM CHOLESTEROL<br>SERUM ALKALINE PHOSPHATASE | 230 | 400 | | | |
| **SURGICAL PROFILE**<br>CBP<br>BT+CT<br>GROUP & Rh TYPE<br>BLOOD UREA<br>SERUM CREATININE<br>RBS<br>HCV<br>H.I.V ½ (SCREENING)<br>HB Sag (RAPID CARD MEDHOD)<br>URINE ROUTINE<br>ECG<br>CHEST X-RAY PA VIEW | 510 | 970 | **ANTINATAL PROFILE (PREGNACY)**<br>CBP<br>GROUP & Rh TYPE<br>RBS<br>VDRL<br>H.I.V ½ (SCREENING)<br>HB Sag (RAPID CARD METHOD) | 260 | 535 |
| **REGULAR HEALTH CHECH UP**<br>CBP<br>TROUP & Rh TYPE<br>FBS<br>CHOLESTEROL<br>URINE ROUTINE<br>ECG<br>CHEST X-RAY PA VIEW | 280 | 400 | **ORTHORITES CAPSULE**<br>RA FACTOR (RHEUMATOID FACTOR)<br>CRP<br>ASO. TITRE<br>SERUM URIC ACID<br>URINE ROUTINE | 245 | 400 |
| **DIABETIC CAPSULE**<br>BLOOD SUGAR (FAS)<br>BLOOD SUGAR (PP)<br>LIPID PROFILE<br>BLOOD UREA<br>SERUM CREATININE<br>URINE ROUTINE | 185 | 400 | **DIALYSIS CAPSULE**<br>LFT<br>BLOOD UREA<br>SERUM CREATININE<br>RBS<br>CBP<br>URINE ROUTINE<br>SERUM TOTAL PROTINS<br>SERUM ALBUMIN<br>SERUM A/G RATIO | 300 | 560 |

నున్న రోడ్డు ప్రక్కన కండ్రిక నందు కొత్తగా నిర్మించిన హస్పటల్ నందు తగినంత ఎకామిడేషన్ ఉన్నందున మరియు పైన తెలుపబడిన ప్రాంతములకు దగ్గరగా యున్నందున సదరు బిల్డింగ్ నందు క్లినికల్ ల్యాబ్‌ను "నవరత్నం కేశవరావు చారిటబుల్ ట్రస్ట్ నగరపాలక సంస్థ అర్బన్ హెల్త్ సెంటరు" గా పేరు పెట్టి నిర్ణయం పై ఈ క్రింద తెల్పిన నియమ నిబంధనలకు లోబడి వరుణ్ మోటార్స్ వారికి అనుమతి మంజూరు చేయుటకు కౌన్సిల్ ఆమోదము మంజూరు కొరకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది.

1. సదరు రేట్లను మార్పు చేయుటకు నగరపాలక సంస్థకు మాత్రమే అధికారము కలదు
2. నగరపాలక సంస్థ యొక్క అనుమతి లేనిదే సదరు హెల్త్ సెంటర్ నందు చేర్పులు మరియు మార్పులు చేయరాదు.
3. సదరు నియమ నిబంధనలను మార్పు చేయుటకు, కొత్తగా చేర్చుటకు నగరపాలక సంస్థకు అధికారము కలదు.
4. సదరు ల్యాబ్‌నకు అవసరమైన అన్ని అనుమతులను ట్రస్ట్‌వారే తమ సొంత ఖర్చులతో పొందవలెను.
5. క్లినికల్ ల్యాబ్ నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతములు మరియు ఇతరములు ట్రస్ట్ వారే భరాయించవలెను. దీనికి నగరపాలక సంస్థ ఎటువంటి బాధ్యత వహించదు.
6. పూర్తి అర్హత గల సిబ్బందిని మాత్రమే నియమించవలెను. సిబ్బంది చేయు, లేదా ఇచ్చు తప్పుడు సమాచారమునకు గాని, చేయు తప్పుడు పరీక్షలకు నగరపాలక సంస్థ బాధ్యత వహించదు.
7. నగరపాలక సంస్థ వారు ఎకామిడేషన్ ఇచ్చినంత వరకు మాత్రమే ల్యాబ్‌ను నిర్వహించాలి.
8. క్లినికల్ ల్యాబ్‌ను ఉదయం గం 8.00 నుండి గం12.00 ల వరకు మరియు మధ్యాహ్నము గం 3.00 నుండి గం.8.00 ల వరకు నిర్వహించవలెను.
9. క్లినికల్ పరీక్షల రేట్లను సదరు ల్యాబ్ నందు విధిగా మరియు ప్రముఖముగా ప్రదర్శించవలెను.
10. వసూలు చేసిన క్లినికల్ చార్జీలకు తప్పని సరిగా రశీదు ఇవ్వవలెను మరియు అకౌంట్స్‌ను మెయింటైన్ చేయవలెను. మరియు సదరు అకౌంట్స్‌ను నగరపాలక సంస్థ అధికారులు తనిఖీ చేయుటకు అధికారము కలదు. (Rc.F1 - 142671/2011)

5/120- మే 2010 సంవత్సరము నందు లైలా తుఫాను కారణంగా విజయవాడ నగరము (సెంట్రల్ నియోజక వర్గము) నందు దెబ్బతిన్న డ్రైయిన్లు మరియు రోడ్లు తదితర మౌలిక వసతులకు గాను కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు ఆర్.ఓ.సి. నెం.13328/10/N2, dt: 22-11-2010 విజయవాడ నగరము (సెంట్రల్ నియోజకవర్గము) నకు రూ.202.00 లక్షలు లైలా తుఫాను నిధుల క్రింద మంజూరు చేసియున్నారు. కార్యనిర్వాహక ఇంజనీరు, ప్రజారోగ్య సాంకేతిక శాఖ, విజయవాడ వారు తమ లేఖలో నెం. 432 / Vijayawada Central / D2 / 2012, dt: 07.03.2012 లో సదరు లైలా తుఫాను క్రింద ఆమోదించిన 6 పనులు పూర్తిచేయగా మిగిలిన నిధులకు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణు (Central M.L.A) గారు క్రింది ప్రాంతములలో రెండు పనులు చేయుటకు ప్రతిపాదించియున్నారని తెలియపరచియున్నారు.

| వరుస నెం. | పనియొక్క వివరము | అంచన విలువ రూ.లక్షలలో |
|---|---|---|
| 1 | ఇందిరా గాంధి మునిసిపల్ కార్పోరేషను స్టేడియం ప్రక్కన ఉన్న బొంగరాల మోసయ్య వీధిలోని రోడ్లు మరియు డ్రైయిన్లు పున:నిర్మాణము | 12.50 |
| 2 | చల్లపల్లి వారి వీధిలో జి.యస్.రాజు రోడ్డు నుండి గిరివీధి వరకు రోడ్డు మరియు డ్రైయిన్లు మరియు పున:నిర్మాణము. | 15.38 |
| | మొత్తం | 27.88 |

డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు ఆర్.ఓ.సి. నెం.13328/10/N2 dt: 07-02-2012 నందు సదరు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణు గారు (Central M.L.A) సమర్పించిన పై రెండు ప్రాతిపాదనలు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి ENC(PH), Hyderabad వారికి లైలా తుఫాను నిధుల నుండి మిగిలిన మొత్తం రూ.27.88 లక్షలతో, పైన తెలిపిన పనులు చేపట్టుటకు ఆమోదించియున్నారు. అందుకై ప్రభుత్వం వారి ఉత్తర్వులు అనుసరించి లైలా తుఫాను సహాయ నిధులలో మిగిలిన నిధుల నుండి గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణు గారు (Central M.L.A) ప్రాతిపాదించిన పనులు చేపట్టుటకు వ్రాసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ముందు చదవడమైనది. (ఆర్.సి.పి.1-144464/10)

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. -03-2012

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.09-03-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

**ది.09-03-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు**

1/116 - ఆమోదించడమైనది.

2/117 - ఆమోదించడమైనది.

3/118 - తిరస్కరించుచూ, అర్జీదారు కట్టిన సొమ్మును వాపసు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

4/119 - వాయిదా వేయడమైనది.

5/120 - సదరు పనులు లైలా తుఫాన్ గ్రాంటులో నుండి నారమ్స్ ప్రకారము ప్రతిపాదించినారని E.E., P.H. VJA., వారిని సర్టిఫై చేయవలసినదిగా తీర్మానించడమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //